నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 22, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## 51 మంది పై కేసు నమోదు



2 లో..

# మెడికల్ (మెడిసిన్) దందా

- లైసెన్స్ ఒకరిది ... నిర్వహణ మరొకరిది
- అర్హత లేకున్నా మందుల విక్రయాలు
- పుట్టగొడుగుల్లా పెరుగుతున్న మెడికల్ షాపులు
- ఫార్మా కంపెనీల పర్సంటేజిలు
- గిఫ్ట్ ల వలలో చిక్కుతున్న మెడికల్ షాప్ లు



2 లో..



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-
మీరు నిరుద్యోగా..మీకు విద్యా అర్హత లేదా.. చింతించకండి.. ఓ మెడికల్ షాప్ లో కొద్దిరోజులు తర్ఫీదు పొందండి. లేకున్నా ఓకే. ఆ తర్వాత లైసెన్సు కోసం బీఫార్మాసి లేదా డీఫార్మసీ పట్టా పొందిన వారిని చూసుకోండి చాలు మీరే ఓ మెడికల్ దుకాణం పెట్టేయొచ్చు. ఫార్మా కంపెనీల పర్సంటేజ్ లు, గిఫ్ట్ లు పొందొచ్చు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముందస్తు నిఘా ఏర్పాట్లు




2 లో..

అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )-రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఇందులో భాగంగానే గురువారం జిల్లాతో సరిహద్దు కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

## ఇదీ మన ఇల్లందు మంచినీటి చెరువు పరిస్థితి

- సమీప వాసులు చెత్త వేస్తున్న పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది
-దుర్గంధ పూరిత నీటతో ప్రజల ఆరోగ్యం ఉష్ కాకి...



2 లో..

## పదవ తరగతి పరీక్ష కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



2 లో..

పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )-
పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. గురువారం పాల్వంచ కేటీపీఎస్ డి ఏ వి మోడల్ స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణ ను ఆకస్మికంగా సందర్శించి పరీక్ష వ్రాయు విధానము సరళిని పరిశీలించారు.



# మెడికల్ (మెడిసిన్ ) దందా

ఇక్కడ చాలా మట్టుకు ఫార్మాసిస్ట్ లకి బదులు శంకర్ దాదా ఎంబీబీఎస్ లే... జిల్లాలో సుమారు 700 ల మెడికల్ షాపులు ప్రజలకు అందుబాటులో ఉన్నా అందులో సరైన అర్హతతో నిర్వహించేవారు కొందరేనని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కొత్తగూడెం జిల్లా కేంద్రంలోనే సుమారు 150 వరకు మెడికల్ దుకాణాలు ఉన్నాయంటే మెడిసిన్ అమ్మకాల మీద ఎంత ఆదాయం వస్తుందో ..రోగుల వద్ద ఎంతమేర వసూలు చేస్తున్నారో అర్థం అవుతుంది .ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తితే ముందుగా ప్రజలు ఆశ్రయించేది మెడికల్ షాప్ ని, తలనొప్పి, కడుపునొప్పి, దగ్గు, జలుబు, జ్వరం లాంటి సాధారణ సమస్యల నుండి ఒక్కోసారి తీవ్ర ఆరోగ్య సమస్యల వరకు ముందస్తు వైద్యంగా మెడికల్ షాప్ లనే ఆశ్రయిస్తుంటారు. అలాంటి సందర్భంలో మెడికల్ షాప్ లోని వ్యక్తి ఇచ్చే మందులపై పూర్తి భరోసాతో వాడుతుంటారు. తాను ఇచ్చే మందుల డోస్ కానీ, డ్రగ్ కాంబినేషన్, యాంటీబయోటిక్స్ లాంటి వివరాల పై రోగికి ఏమాత్రం అవగాహన ఉండదు. ఇలా జిల్లాలోని చాలా మెడికల్ కేంద్రాలలో ఎలాంటి అర్హత లేకున్నా కేవలం మెడికల్ షాపులలో పని చేసిన అనుభవంతో కొందరు, ఏ అర్హత లేనివారు మరికొందరు మెడికల్ దుకాణాలను కొనసాగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, అర్హత కలిగిన మెడికల్ వారే ఆరోపిస్తున్నారు. ఫార్మ కంపెనీల మాయలో పడి, ఎక్కువ పర్సంటేజీ ఇస్తే ఆ కంపెనీ మందులనే రోగులకు అంట కడుతున్నారని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి.రోగం నయం కావడానికి వైద్యులు రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్ పట్టుకెళితే అందులో ఏముందో



చదవడానికి కూడా రాని భాషలో రాస్తారు వైద్యులు. కొందరికి మొదటి అక్షరం తప్ప దాంట్లో ఇంకేమీ అర్థం కాదు. ఇదే అదునుగా బ్రాండెడ్ పేరిట నాసిరకం మందులను రోగులకు అంటగడుతూ అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ప్రస్తుతం ధనార్జనే ధ్యేయంగా మెడికల్ షాపుల యజమానులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయిని పలువురు ఆరోపిస్తున్నారు.

**-లైసెన్స్ ఒకరిది ... నిర్వహణ మరొకరిది**

అనుమతులు ఒకరి పేరుపై తీసుకుని మరొకరు మెడికల్ షాపును నిర్వహిస్తున్నారు. ఏడాదికి ఇంత అని నిర్వాహకులు ఫార్మసీ సర్టిఫికెట్ ఇచ్చిన వ్యక్తికి ముట్టచెబుతున్నారు. కొద్దీ నెలలు మెడికల్ షాపు లో పనిచేస్తే చాలు అర్హులైన వారి సర్టిఫికెట్ తో మెడికల్ షాపు కి ఓనర్ అయిపోవచ్చు . ఇలా అనర్హులు మెడికల్ షాపులను నిర్వహిస్తుండడంతో ఒక మందుకు బదులు మరో మందు ఇవ్వడం వల్ల ఒక్కోసారి తీవ్ర సమస్యలు కూడా తలెత్తే అవకాశాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వొద్దని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా మెడికల్ షాపులు బేఖాతరు చేస్తున్నాయి.ఇక గ్రామాల్లో పరిస్థితి మరి దారుణం. గ్రామాల్లోని మెడికల్ షాపుల్లో ఏ నొప్పికైనా మందులు ఇచ్చేస్తుంటారు. ఒక్కో సారి ఇవ్వాల్సిన డోస్ ఒకటైతే ఇచ్చే మందులు వేరే అవడంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తిన సందర్భాలు లేక పోలేదు. ఇలా అర్హత లేని వారు మెడికల్ షాపులు నిర్వహించడం వల్ల అన్ని అర్హతలు కలిగిన వారికి కూడా చెడ్డ పేరు వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు.

**-ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇస్తే చర్యలు - సి. హెచ్. సంపత్ కుమార్**

**-జిల్లా ఔషధ నియంత్రణ అధికారి**

ఫార్మా కంపెనీల మాయలో పడి ప్రజలకు ఇష్టారీతిన మందులు విక్రఇస్తున్నట్లు మా దృష్టి కి వచ్చిన మెడికల్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని సి. హెచ్. సంపత్ కుమార్ జిల్లా ఔషధ నియంత్రణ అధికారి హెచ్చరించారు .క్రమం తప్పక తనిఖీలు నిర్వహిస్తున్నాం. అక్రమాలకు పాల్పడితే ఫార్మా కంపేనిల పై కూడా క్రిమినల్ చర్యలు తీసుకుంటాము. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు వైద్యుల సలహాల మేరకు మాత్రమే మందులను వాడాలి. మెడికల్ షాపు నిర్వాహకులు వారి విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలి. ఆరోపణలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## 51 మంది పై కేసు నమోదు.

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో మద్యం దుకాణ లపై జరిగిన లూటీ కార్యక్రమంలో పాల్గొన్న 51 మందిపై కేసు నమోదైనట్లు టేకులపల్లి పోలీస్ లు తెలిపారు. పల్లవి, గణేష్, క్రాంతి మద్యం షాపుల యాజమాన్యాల ఫిర్యాదు మేరకు సీసీ కెమెరాలు పరిశీ లించి వాటి ఆధారంగా కేసు నమోదు చేసినట్లు సీఐ తాటిపాముల సురేష్ తెలిపారు.మద్యం షాప్ లూటి సందర్భంగా సీఐ తాటిపాముల సురేష్ సూచన మేరకు లూటి లో పాల్గొన్న కొంతమంది గురువారం ఉదయం 11 గంటల సమయం లో మద్యం సీసాలను తీసుకు వచ్చి షాప్ ముందు పెట్టి వెళ్లారు.

## ఇదీ ....మన ఇల్లందు మంచినీటి చెరువు పరిస్థితి

**- సమీప వాసులు చెత్త వేస్తున్న పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది**

**-దుర్గంధ పూరిత నీటతో ప్రజల ఆరోగ్యం ఉష్ కాకి...**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-మంచి నీటి చెరువులను శుభ్రంగా ఉంచి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ స్థానిక మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న విషయం ఇల్లందులపాడు చెరువు ను చూస్తే అర్థం అవుతుంది. చెరువు అలుగు ప్రాంతంలో సమీప ఇండ్లకు చెందిన వాసులు చేత్తంత పారవేస్తున్నారు. దీని మూలంగా చెరువులోని నీరంతా దుర్ఘంతపూరితమై ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారే పరిస్థితి ఉంది. అధికారులు పాలకవర్గం చూస్తూ ఉండి కూడా ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉన్నారంటే ప్రజా ఆరోగ్యం పై వారికి ఉన్న మక్కువ ఏమిటో తెలిసిపోతుంది. గుండాల వెళ్లే దారిలో చెరువు ప్రక్కన ఫెన్సింగ్ ఏర్పాటుకోసం కాంట్రాక్ట్ కు పని అప్పగించినప్పటికీ పోల్స్ మాత్రమే వేసి చేతులు దులుపుకున్నాడు. ఫెన్సింగ్ లేకపోవడంతో పశువులు, పందులు చెరువులో స్వైర విహారం చేస్తూ మంచి నీటిని కలుషితం చేస్తున్నాయి. అంతే కాకుండా సమీపంలో ఉన్న వాసులు తమ ఇండ్ల నుండి వచ్చిన చెత్తను చెరువులోనే పడవేయడం గమనార్హం. వేసవికాలం లో నీరంతా ఇంకిపోయి కొద్దిగా నీళ్లు మాత్రమే చెరువులో ఉంటాయి. ఈ పరిస్థితిలో నీరు కాలుష్యం అయితే వాటిని తాగే ప్రజలకు అనేక రకాల జబ్బులు వస్తాయని డాక్టర్లు చెబుతున్నారు. అంతేకాకుండా చెరువులో చేపలు పట్టే వేటగాళ్లు కూడా నీటిని కాలుష్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. చెరువు నీటిని కాపాడే మున్సిపల్ సిబ్బంది తమ విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటే కాపాడుకోవచ్చని ప్రజల అభిప్రాయపడుతున్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను జిల్లా కలెక్టర్ చీఫ్ సూపర్డెంట్ లను అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీలు జరగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్విజిలేటర్స్ ను ఆదేశించారు. ఇన్విజిలేటర్స్ ఎటువంటి పొరపాట్లు కు తావు లేకుండా విధులు నిర్వహించాలని ఏదైనా పొరపాట్లు జరిగిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులకు కల్పించే మౌలిక సదుపాయాలు పరిశీలించారు. పరీక్ష హాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు మరియు త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్లు అనుమతించరాదని, పరీక్ష కేంద్రం సమీపంలో ఇటువంటి జిరాక్స్ సెంటర్లో ఉండరాదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ప్రతిష్టంగా అమలు పరచాలని సంబంధిత పోలీసు అధికారులను కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఏ ఒక్కరూ కూడా సెల్ ఫోన్ తో పరీక్ష కేంద్రంలోకి రాకూడదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలించారు. కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, పాల్వంచ తాసిల్దార్ జి. వివేక్ , పాల్వంచ మునిసిపల్ కమిషనర్ స్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ కు సిద్ధులు గుడ్ బై..



**భద్రాచలం సూర్య మేజర్ న్యూస్...**

తొలి మల్లీ దశ తెలంగాణ పోరాట యోధుడు తిప్పన సిద్ధులు టిఆర్ఎస్కు గుడ్ బై చెప్పారు భద్రాచలం చెందిన తిప్పనసిద్ధులు రెండు దశాబ్దాల కాలంగా బి ఆర్ ఎస్ లో కీలక క్రియాశీలకంగా వ్యవహరించారు కొంతకాలంగా పార్టీ రాష్ట్ర నాయకులు తీరుపట్ల అసంతృప్తితో దూరంగా ఉన్నారు... ఈ క్రమంలో ఆయన టిఆర్ఎస్ కి రాజీనామా చేశారు. మంగళవారం తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోదండరాం సమక్షంలో హైదరాబాద్ లో టీజేయస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా తిప్పన సిద్ధులు మాట్లాడుతూ 1969లోతెలంగాణ తొలితరం ఉద్యమంలో,2001 మలి విడత ఉద్యమం లో చురుగ్గా పాల్గొన్న విషయం గుర్తు చేశారు.తొలి విడత లో నాలుగు సార్లు జైలు కు వెళ్ళానని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావన అనంతరం రెండు దఫాలు అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ నాయకత్వం తనను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ ఓటమి చెందిన నాయకత్వంలో మార్పు రాకపోవడం తనను ఎంతో కలసచివేసిందని అన్నారు కాగా టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరాం మాట్లాడుతూ తిప్పన సిద్దులు సేవలను బిఆర్ఎస్ నాయకత్వం విస్మరించటం శోచనీయమన్నారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముందస్తు నిఘా ఏర్పాట్లు

ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తో పాటు ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఐపీఎస్ కూడా పాల్గొన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద అధికారుల సమన్వయం పాటిస్తూ ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టేలా ఈ సమావేశంలో చర్చించారు.ఎన్నికల్లో అక్రమంగా నగదు మద్యం సరఫరాను నిరోధించేందుకు 12 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ లను,10 ఇంటర్ డిస్ట్రిక్ట్ బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు , సిబ్బంది అప్రమత్తంగా ఉండి 24/7 వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం అధికారులు చేపడుతున్న అన్ని చర్యలను నిశితంగా పరిశీలిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా నగదు , మధ్యాన్ని అక్రమంగా సరఫరా చేస్తూ పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పాల్వంచ డిఎస్పీ,జంగారెడ్డిగూడెం డిఎస్పీ పోలవరం డిఎస్పీ , సరిహద్దు పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# గర్భిణీలు, పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పాటించాలి

## స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిని వేల్పుల విజేత



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పాటించాలని జిల్లా మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని వేల్పుల విజేత పేర్కొన్నారు. బుధవారం అశ్వారావుపేట రైతువేదిక వద్ద జరిగిన ఐసిడిఎస్, హెల్త్ కన్వర్జేన్స్, మండల స్థాయి పోషణ పక్వడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పాటించాలని అన్నారు. ప్రత్యేకించి ప్రీస్కూల్ నిర్వహణ, బాలింతలు ఆరోగ్యలక్ష్మి భోజనం కు తప్పకుండా హాజరు కావాలని, డ్రస్ కోడ్ పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు పోషకాహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. చిరుధాన్యాల వలన ఉపయోగాలు, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. కాగా పలు రకాల చిరుధాన్యాలు, ఇతర పోషకాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. హెల్త్, ఐసిడిఎస్ ద్వారా అనేక ప్రభుత్వ పథకాలు సమన్వయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మనం చేసే పని మీద నిబద్ధతతో, భాధ్యతతో నిర్వహించుకోవాలని అన్నారు. అనంతరం కేశప్పగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన సాముహిక శ్రీమంతాలు వేడుకలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రోజారాణి, ఎడిఎ అఫ్జల్‌భేగం, వైద్యాధికారులు రాందాస్, వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్‌లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలి

**-మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు.**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):-కష్టాల్లో బాధల్లో ఉన్న ఎదుటివారికి మన వంతుగా, మనకు ఉన్న దానిలో కొంత సహాయం చేయడంలో ఉన్న సంతృప్తి దేనిలో దొరకదని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సేవా గుణ%ి% కలిగి ముందుకు రావాలని, నిరుపేదలకు సహాయం చేస్తే ఆ దేవుడు మనకు సహాయం చేస్తాడని మనం పిల్లలు కుటుంబము దీవించబడుతుందని తెలిపారు. భద్రాచలం పట్టణంలో గల పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితివారికి సామాజిక సేవా బాధ్యత కలిగిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు రెండు కుర్చీలుఅందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ, వికలాంగులు, అనాథలు, వృద్ధులను ఆదుకోవాలని ఆలోచనతో సేవ గుణం కలిగి ముందుకొచ్చిన పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి వారిని ఆయన అభినందించారు. అంతేకాకుండా సహృదయం కలిగిన దాతలు ముందుకు వచ్చి మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. వికలాంగులకు అనాథలకు వృద్ధు లైన అభాగ్యులకు సేవ చేస్తూ రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు.ఎదుటివారు కష్టాల్లో ఉన్నప్పుడు సహాయం చేయాలనే ఆలోచన తో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరివర్తన సేవ ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## దమ్మపేట బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**ప్రెసిడెంట్‌గా మారం సతీష్‌కుమార్ నియామకం**



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-నియోజకవర్గ పరిధిలోని దమ్మపేటలో నూతనంగా ఏర్పాటు కాబడిన కోర్టులో గురువారం బార్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ క్రమంలో కోర్టు నందు న్యాయవాదుల సంఘం ఎన్నికలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా అశ్వారావుపేటకు చెందిన మారం సతీష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈయన గతంలో సత్తుపల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంగా, వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేవారు. ఆయనతో పాటు అశ్వారావుకు చెందిన ముప్పిడి శ్యామ్‌సుధాకర్ వైస్ ప్రెసిడెంట్‌గా, ్రక్టరీగా లక్కినేని నరేంద్రబాబు, లైబ్రరీ సెక్రటరీగా తుమ్మ రాంబాబులు ఎన్నికయ్యారు.

## మానవ ఉనికికీ అడవులే జీవనాధారం

**- అడవులను కాపాడడం మానవ ధర్మం**

**- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని**




పినపాక సూర్య (మేజర్ న్యూస్)-అడవులను ప్రజలు తమ స్వలాభం కోసం నాశనం చేస్తే మన ఉనికిని మనమే ప్రశ్నార్థకం చేసుకున్నట్లని పినపాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని అవగాహన కల్పించారు. గురువారం ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా అడవి శాఖ కార్యాలయం నుండి ఈ బయ్యారం వరకు సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే అడవులను వారసత్వంగా వారికి అందించాల్సిన ఆవశ్యకత మనపైన ఉన్నదన్నారు. తగ్గిపోతున్న అడవులను కాపాడే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా ప్రకటించిందన్నారు.సకాలంలో వర్షాలు పడాలన్న వాతావరణంలో కాలుష్యం ఏర్పడకుండా వుండాలన్న వాతావరణ సమతుల్యత కాపాడుకోవాలంటే అడవులే కీలకం అని పిలుపునిచ్చారు. అడవులతోనే మానవుల మనుగడ అని అందరికి తెలిసినా అడవుల రక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పర్యావరణ సమస్యలు ఉత్పన్న అవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు విధిగా ఇంటి ముందు సైతం రెండు మొక్కలు నాటాలని, నాటడమే గాక సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అరుణ, అటవి శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వనం నుండి జనంలోకి గోవిందరాజు

**-తరలి వచ్చిన సనప వంశీ యులు**

**-భక్తులతో పులకించి పోయిన చెట్టుపల్లి గ్రామం**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-సనప వంశీయుల ఆరాధ్య దైవమైన గోవిందరాజు జాతర మండల పరిధిలోని చెట్టుపల్లి గ్రామంలో బుధవారం నుండి ప్రారంభమైంది. రెండవ రోజైన గురువారం సనప వంశీయులు, వడ్డెలు, తలపతులు ఒక్క పొద్దు ఉండి ఆదివాసి గిరిజన సాంప్రదాయాల ప్రకారం వనం నుండి గోవిందరాజును జనంలోకి తీసుకొచ్చి గద్దెలపై ప్రతిష్ఠించారు. చివరి రోజైన శుక్రవారం భక్తులు వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటారని జాతర నిర్వాహకులు తెలిపారు. ఈ జాతరకు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల నుండి సనప వంశీయులు, భక్తులు అత్యధికంగా తరలివచ్చి వనదేవతల ఆశీస్సులు పొందారు. జాతర సందర్భంగా ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లా స్థాయి వాలీ బాల్ పోటీలను జాతర నిర్వాహకులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తలపతి సనప రాంబాబు, సనప స్వామి, సనప రాంచందర్, సనప సుగుణరావు, సనప సత్యం, సనప శ్రీను, సనప జగ్గారావు, సనప కృష్ణ, సనప సుధాకర్, సనప నాగేశ్వర రావు వడ్డే కల్తీ సర్వయ్య, శెట్టిపల్లి గ్రామ పెద్దలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## పోలీస్ స్టేషన్‌లో యువకులకు కౌన్సిలింగ్




అశ్వారావుపేట టౌన్, (మేజర్‌న్యూస్)-చెడువ్యసనాలకు బానిసలైన యువకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీరాముల శ్రీను గురువారం తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. కోడిపందాలు ఆడుతున్న సమాచారం మేరకు పోలీస్‌లు దాడి చేయడం జరిగింది. కాగా పట్టుబడిన వారిలో యువకులు ఉండగా వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌లకు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. కోడిపందాలు, పేకాటకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు. అనంతరం వారిని తహశీల్దార్ సమక్షంలో బైండోవర్ చేసి స్వంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు.

## బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు- ఆలయ మేనేజర్..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని కాకతీయులనాటి వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మార్చి 23 నుండి 28 వరకు శ్రీ బాలాజీ బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ తెలిపారు. ఆయన గురువారం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం విస్తృతంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాలు 23వ తారీకు శనివారం సాయంత్రం ప్రారంభమై 28వ తారీకు రాత్రి తో ముగుస్తాయని, 25వ తేదీ రాత్రి 10 గంటలకు స్వామి వారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సవాలలో ప్రతిరోజు సాయంత్రం 7 గంటల నుండి భక్తులను అలరించడానికి సంప్రదాయ సిద్ధమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హరిహర క్షేత్రం ఉత్సవ కమిటీ చైర్మన్ వనమా గాంధీ, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ పాల్వంచ ప్రాజెక్ట్ నుతన సిడిపిఓగా కె రేవతి బాధ్యతలు

**-విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తప్పవు**



పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )– పసిపిల్లలకు పౌష్టికాహారం అందించి వారి ఆలన పాలన చూసే బాధ్యత అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం ఒప్పుచెప్పిందని అమ్మ ఒడి లాంటిదే అంగన్ బడి అన్ని రకాలుగా ఆటపాటలతో చదువులు ఉంటాయని వాటితో పాటు చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వ అందించే పౌష్టికాహారాన్ని అందిస్తామని భరోసానివ్వండి బాధ్యతగా పనిచేయాలని ఐసిడిఎస్ పాల్వంచ రూరల్ ప్రాజెక్ట్ పరిధిలో సిడిపిఓగా బాధ్యతలు చేపట్టిన కే రేవతి తెలిపారు. ఇంతకాలం పాల్వంచ రూరల్ ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓగా పనిచేసిన కనకదుర్గ బదిలీపై ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం వెళ్లారు.ఆమె స్థానంలో బూర్గంపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టులో పనిచేస్తున్న అసిస్టెంట్ సిడిపిఓ గా.కే .రేవతి పాల్వంచ రూరల్ ప్రాజెక్ట్ పరిధిలోని సిడిపిఓగా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాల్వంచ రూరల్ ప్రాజెక్ట్ పరిధి సిడిపిఓ గా తాను బాధ్యతలు చేపట్టానని ఆ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రతి ప్రాంతంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఆ పరిధిలోని ప్రజాప్రతినిధులు గ్రామీణ ప్రాంత మహిళలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

## ఏడుల్ల బయ్యారం చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు



పినపాక సూర్య (మేజర్ న్యూస్)–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడూళ బయ్యారం క్రాస్ రోడ్ లో గల చెక్ పోస్ట్ నందు తెలంగాణ పార్లమెంట్ ఎలక్షన్ సందర్భంగా గురువారం వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల ఆర్ఐ బాలకృష్ణ, ఎస్.ఎస్.టి టీం రమేష్, కేశవరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో అన్నప్రాసన్న...





అన్నపురెడ్డిపల్లి సూర్య( మేజర్ న్యూస్)–మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ భాగంగా 6 నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గంగాజలం మాట్లాడుతూ పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలే ఇచ్చారని ఇప్పటినుండి పోషక విలువలు కలిగిన పౌష్టిక ఆహారం ఇవ్వాలన్నారు. పిల్లలకు ఆహారం అందించే విధానం గురించి తల్లిదండ్రులకు తెలిపారు. వేసవికాలం దృశ్య పిల్లలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు వివరించారు. గర్భిణీ స్త్రీలకు పాటించవలసిన ఆహార సూత్రాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రుంజా పార్వతి, శివకుమారి, విజయ, లావణ్య, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలు ముద్రించిన కంపెనీపై కేసు నమోదు

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–కొత్తగూడెం పట్టణంలోని ఓ మెడికల్ ఏజెన్సీ లో లభించిన "డెక్సాలాబ్" ఇంజక్షన్ అనే మందు పై రూ. 29 కి బదులుగా రూ. 39 గా ముద్రించినందుకుగాను ఔషధ నియంత్రణ విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ సంచాలకులు జి. ప్రసాద్, జిల్లా ఔషధ నియంత్రణ అధికారి సి.హెచ్. సంపత్ కుమార్ లు సంయుక్తంగా తనిఖీ చేసి "లేబోరేట్ ఫార్మా స్యూటికల్స్" కంపెనీపై ఔషధ ధరల నియంత్రణ చట్టం– 2013 ప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు జిల్లా ఔషధ నియంత్రణ అధికారి సి.హెచ్. సంపత్ కుమార్ తెలిపారు.



## శివనామ స్మరణంతో శ్రీశైలం బయలుదేరిన శివమాల ధారణ స్వాములు...



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )– ఓం నమశివాయ.. ఓం నమశివాయ అంటూ శివనామస్మరణం తో గురువారం దమ్మపేట పట్టణం శివ మాల ధారణ స్వాములతో మారుమ్రోగింది శివమాల ధరించిన స్వాములు మాలను విసర్జించే క్రమంలో శివుని పుణ్యక్షేత్రం అయిన శ్రీశైలం బయలుదేరారు మాల ధరించిన తరువాత 48 రోజులు ప్రత్యేక పూజాకార్యక్రమాలలో పాల్గొని గురుస్వాముల ఆధ్వర్యంలో పూజా లు నిర్వహించి దీక్ష ముగిసిన తరువాత మాలను విసర్జించే క్రమంలో శ్రీశైలం బయలుదేరారు ఈ కార్యక్రమం లో అధికసంఖ్యలో శివ భక్తులు పాల్గొన్నారు .

## సోంపల్లిలో మన ఇసుక వాహనం ప్రారంభం



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్ )–మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో మన ఇసుక వాహనం ద్వారా ఇసుక ఆన్ లైన్ బుకింగ్ ఇసుక విక్రయాలను తహశీల్దార్ ముజాహిద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న నూతన ఇసుక పాలసీ విధానం వల్ల ఇసుక ఇక నుంచి చౌకధరకు లభిస్తుందని పేర్కొన్నారు. ఆన్ లైన్ ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా అధునాతన సాఫ్ట్ వేర్ రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుతం సోంపల్లిలో ఇసుక రీచ్ ద్వారా ఇసుక లభ్యమవుతుందని తెలిపారు. తొలుత సోంపల్లిలో ఈ ఇసుక రీచ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక రీచ్ లో ఇసుక రవాణా చేసేందుకు అవకాశం ఉందన్నారు. నిర్దేశించిన సమయంలో కాకుండా ఇతర సమయాల్లో ఇసుక రవాణా చేసే వీలులేదని, ఇసుక రీచ్ల వద్ద ప్రభుత్వం నుంచి ఉద్యోగులను ఉంచనున్నట్లు తెలిపారు. సాండ్ ట్యాక్స్ విధానంలో ఎక్కడి నుంచైనా ఇసుక తరలించేందుకు ట్రాక్టర్ యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇసుక కావాలని రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తికి, ట్రాక్టర్ యజమానికి, డ్రైవర్ సెల్ కు మెస్సేజ్ చేయడంతో పాటు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ జీపీఆర్ఎస్ విధానాన్ని అనుసంధానం చేయడం ద్వారా ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ ఎక్కడ ఉందో స్పష్టంగా తెలుసుకునే వీలుంటుందన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి చెల్లింపులు ఆన్లైన్ విధానం ద్వారానే జరుగుతాయని, నేరుగా చెల్లింపులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింహారావు, ట్రాక్టర్ల యజమానులు పాల్గొన్నారు గ్రామస్థులు పాల్గొన్నారు.

## దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష, జనరల్ సెక్రెటరీ గా .. సతీష్ కుమార్, గొంది మురళి..





దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )– మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన కోర్టు న్యాయవాదుల సంఘం ఎన్నికలలో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గురువారం మారం సతీష్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ క్రమంలోనే ఉపాధ్యక్షులుగా ముప్పిడి శ్యాంసుధాకర్, జనరల్ సెక్రెటరీగా గొంది మురళీమోహన్, సెక్రటరీగా లక్కీ నేని సురేంద్రబాబు, కోశాధికారిగా తమ బాలరాజు, లైబ్రరీ సెక్రెటరీగా తుమ్మ రాంబాబు, స్పోర్ట్స్ సెక్రటరీగా షేక్ దర్గా వలి, లేడీస్ రిప్రజెంటివ్ గా టి అరుణ కుమారి, ఈసీ వన్ గా సంజయ్, ఈసీ టూ గా జి అప్పారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి సీనియర్ న్యాయవాదులు ఉడతనేని శ్రీనివాసరావు, ముడుపు వెంకటరమణ, శ్రీనివాసరెడ్డి తదితర న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

# మైనార్టీలకు సివిల్స్ లో ఉచిత శిక్షణ

**– మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా**


కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )–2025లో యూపీఎస్సి నిర్వహించే సివిల్స్ కు సిద్ధమవుతున్న మైనార్టీ అభ్యర్థులకు, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రిలిమ్స్, మెయిన్స్ కు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను వెబ్సైడ్ నందు ఏప్రిల్ 12లోపు నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన వారికి ఏప్రిల్ 28న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జిల్లా కేంద్రాల్లో గల మైనారిటీ గురుకుల స్కూల్ లలో స్రీనింగ్ పరీక్ష నిర్వహించబడుతుందని, స్క్రినింగ్ పరీక్షలో మెరిట్ సాధించిన వారికి మాత్రమే ఈ ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.ఈ యొక్క అవకాశాన్ని మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకై 8520860785 అనే నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.



# టెన్నిస్ రంగంలో తెలంగాణ నుండి జాతీయ స్థాయికి ఎదిగిన ఆణిముత్యం

## యామలపల్లి సహజ





**ఖమ్మం, సూర్య బ్యూరో మార్చి 21:** చిన్నతనంలో స్నేహితులతో కలిసి సరదాగా రాకెట్ పట్టిన ఆ చిన్నారి... పదేండ్లు వచ్చేసరికి టెన్నిస్ నే కెరీర్ గాఎంచుకోవాలని నిర్ణయించుకుంది. టెన్నిస్ లో శిక్షణ ప్రారంభించిన ఆ అమ్మాయి అంచెలంచెలుగా ఎదుగుతూ, భారత జాతీయ జట్టులో స్థానం దక్కించుకుంది. ఆ అమ్మాయి ఖమ్మం కు చెందిన యామలపల్లి సహజ. సహజ తల్లిదండ్రులు యామలపల్లి భవానీప్రసాద్–సుప్రియలు. ఖమ్మం వాస్తవ్యులైన వీరు, హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగ నిమిత్తం మకాం హైదరాబాద్ కు మార్చారు. సహజ పదో తరగతి వరకు హైదరాబాద్ లోని విజ్ఞాన్ స్కూల్లో, ఇంటర్ సిద్ధార్థ



జూనియర్ కళాశాలలో చదివారు. పదో ఏట నుండే టెన్నిస్ శిక్షణ ప్రారంభించిన సహజ ఇంటర్ తర్వాత ఇండియా నేషనల్ ర్యాంకింగులో 20వ స్థానం పొందారు. స్పోర్ట్స్ కోటాలో వంద శాతం స్కాలర్ షిప్ తో అమెరికాలో డిగ్రీ చదువుటకు అర్హత పొంది, టెక్సాస్ లోని సామ్ హూస్టన్ స్టేట్ యూనివర్సిటీలో ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రీషన్ లో డిగ్రీని పూర్తి చేశారు. సహజలో టెన్నిస్ పై ఆసక్తిని గమనించిన ఆమె తండ్రి భవానీప్రసాద్, ప్రయివేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగం వదులుకొని, పూర్తి స్థాయిలో తన కుమార్తె కెరీర్ పై దృష్టి పెట్టారు. డిగ్రీ పిదప స్వదేశానికి చేరుకున్న సహజ టెన్నిస్ పై పూర్తి దృష్టి పెట్టారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన సహజ మొదట టెన్నిస్ శిక్షణ కు ఖర్చు భరించలేక వేయి రూపాయల ఫీజుతో, యూ ట్యూబ్ చూస్తూ, టెన్నిస్ శిక్షణ పొందారు. గత రెండు సంవత్సరాలుగా బెంగుళూరు పిబిఐ అకాడమీలో కోచ్ సీజర్ మొరాల్స్ వద్ద శిక్షణ పొందుతున్నారు. 2021 సంవత్సరంలో ప్రపంచ ర్యాంకింగులో 1300 స్థానంలో ఉన్న సహజ, రెండేళ్ల శిక్షణ లో రాటుదేలి, తన ర్యాంకింగ్ ను మెరుగుపర్చుకొని, ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగులో 306, నేషనల్ ర్యాంకింగులో నెంబర్ 2, తెలంగాణా ర్యాంకింగులో నెంబర్ 1 గా వున్నారు. టెన్నిస్ కెరీర్ లో కళాశాల స్థాయిలో 2017 నుండి 2021 వరకు మూడు సార్లు సౌత్ ల్యాండ్ కాన్ఫరెన్స్ ఉమెన్ టెన్నిస్ ప్లేయర్ గా, టెక్సాస్ రీజియన్ మహిళా టెన్నిస్ ప్లేయర్ గా 18వ ర్యాంక్, ఐటిఏ/ఎన్ సిఏఏ నేషనల్ ర్యాంకింగ్ సాధించిన మొదటి ప్లేయర్‌గా చరిత్రలో నిలిచారు. ప్రొఫెషనల్ టెన్నిస్ క్రీడలో సహజ రాణిస్తున్నారు. ఐటీఎఫ్ 2023 టైటిల్, ఐటీఎఫ్ సింగిల్స్ టైటిల్స్ (2021–2022) సాధించారు. వచ్చే నెలలో చైనాలో జరిగే బిలీజియన్ కింగ్ కప్ ప్రపంచ స్థాయి పోటీలకు భారత్/తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహించనున్నారు. టెన్నిస్ క్రీడ సంపన్నుల క్రీడ. శిక్షణ చాలా ఖర్చుతో కూడుకున్నది. సంవత్సరానికి కనీసం 30 లక్షలు ఖర్చు అగుతుంది. మధ్య తరగతికి చెందిన సహజ లో నైపుణ్యం, ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక వనరుల అవసరం ఎక్కువగా వుంది. అంతర్జాతీయ టోర్నీలు ఆడడం ఖర్చుతో కూడుకున్న పని. ఈ ఇబ్బంది వల్లే, ఆరంభంలో సహజ ఎక్కువ టోర్నీల్లో ఆడలేకపోయారు. స్పాన్సర్లు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆర్థిక అండ లభిస్తే, మెరుగైన ఫలితాలు సాధిస్తాననే నమ్మకం సహజ లో ఉంది. స్పాన్సర్లు ముందుకు వచ్చి, సహజ కు అండగా నిలబడితే మన ఖమ్మం, తెలంగాణ నుండి జాతీయ స్థాయికి ఎదిగిన ఈ ఆణిముత్యం అంతర్జాతీయ స్థాయిలో టెన్నిస్ రంగాన్ని శాసిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.



# ఇప్పటి తరం పిల్లలకు డిజిటల్ ఫాస్టింగ్ ఎంతో అవసరము





**ఖమ్మం సూర్య బ్యూరో :** శిశు వాటిక తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించిన శ్రీ రామకృష్ణ విద్యాలయం నేటి పోటీ ప్రపంచంలో పిల్లల చదువుల బాధ్యత కేవలం పాఠశాల దే అన్న భావన లో పిల్లల తల్లిదండ్రులు ఉన్న తరుణం లో ప్రతీ విద్యార్థికి మొదటి గురువులు తమ తల్లిదండ్రులే అని గుర్తు చేస్తూ ఇంట్లో వాళ్ళ భాధ్యత, యే విధముగా వాళ్లు పిల్లలతో సమయము కేటాయించాలి, పిల్లలను యే విధముగా మొబైల్ కు దూరం పెట్టాలి అనే అంశాలతో కలిగిన అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా ప్రముఖ శిశు వైద్యులు డాక్టర్ ఎలమంచిలి నాగమణి విచ్చేశారు. ముఖ్య వక్తగా విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర శిశు వాటిక ప్రముఖ్ కోవెల శ్రీనివాసాచార్యులు వ్యవహరించారు. ఈసందర్భంగా డాక్టర్ ఎలమంచిలి నాగమణి మాట్లాడుతూ పిల్లలకు అందించే ఆహారం పట్ల అవగాహన నేటి తల్లిదండ్రులకు ఉండడం ఎంతో అవసరము అని ఇంద్రధనస్సు లోని రంగుల వలే అన్ని కూరలు తినాలి అని పిల్లలను ప్రోత్సహించాలని అన్నారు. మాదక ద్రవ్యాల కంటే కూడా ప్రమథమైనది అంతర్జాలం అని దానికి పిల్లలు వ్యసన పరులు కాకుండ చూసుకోవాలన్నారు. వక్త కోవెల శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ యన్ ఇ పి 2020 గురించి వివరించారు. ఈ సదస్సు లో వారు మాట్లాడుతూ ఫౌండేషనల్ స్థాయి పిల్లలలో మనో వికాసం, బుద్ధి వికాసం, జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు, పిల్లల భౌదిక సామర్థ్యాల గురించి ఎన్నో విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో పిల్లల తలిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గడప గడపకూ గ్యారెంటీ

### ఏ కష్టమొచ్చినా ఆదుకుంటాం... ఆపదలో అండగా ఉంటాం

### ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి సతీమణి మాధురి



**సూర్య బ్యూరో /ఖమ్మం రూరల్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు గడప గడపకూ అందుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పేర్కొన్నారు. ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆదుకుంటామని... ఆపదలోనూ తామంతా అండగా ఉంటామని హామీ





ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడు, తెల్దారుపల్లి, మద్దులపల్లి, పొన్నేకల్, తల్లంపాడు, కొండాపురం, చింతపల్లి, అరెకోడు తండా, అరెకొడు, అరెంపుల, బారుగుడెం, గొల్లగూడెం తదితర గ్రామాలను గురువారం ఆమె సందర్శించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చనిపోయిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన న్యాయం చేకూర్చే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకుంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్, బండి జగదీష్, తమ్మినేని నవీన్, ఏనుగు వెంకట్ రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, కర్లపూడి భద్రకాళి , ఏటుకూరి సుధాకర్, మెండె వెంకటేష్ యాదవ్, ముత్యం కృష్ణ రావు, నల్లపునేని కౌశిక్, అంజయ్య, గురు నారాయణ తదితరులు ఉన్నారు.

# పెనుబల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య ఏర్పాటు చేశారు. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో 22వ తేదీ శుక్రవారం మమతా మెడికల్ కాలేజ్, సూపర్ స్పెషాలిటీ ఖమ్మం వారి సహకారంతో శ్రీ రాజ సాయి మందిరం వియ్యం బంజర్ చైర్మన్ జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి అనుభవిజ్ఞులైన వైద్యులచే కంటిపరీక్షలు, కళ్ళజోళ్ళు, మందులు, కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని వైద్య శిబిరం నిర్వాహకులు తెలియజేశారు. ఈ అవకాశాన్ని పెనుబల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలం భవన్నపాలెం గ్రామానికీ చెందిన గొల్లమండల ఏసోబు ఇటీవల మరణించగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య యేసోబు చిత్రపటానికి పుష్పాంజలు ఘట్టించి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, మండల నాయకులు చెక్కిలాల లక్ష్మణరావు, వసుమర్తి వెంకటేశ్వరరావు, కనగాల వెంకటరావు, లక్కినేని వినీల్,తేజవత్ తాగునాయక్, చెలికాని నీలాద్రి రావు, మయూర చిన్ని, రాము, దారా మరేష్, రాంబాబు, కర్రి మోహన్ రావు, నల్లబోతుల చెన్నరావు, శ్రీను, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లంకపల్లి సెక్టర్‌లో పోషణ పక్షోత్సవాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలం రామచంద్ర రావు బంజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలింతలకు, గర్భిణీలకు పోషక విలువలు కలిగిన ఆరోగ్యవంతమైన ఆహార పదార్థాలు, ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కల్పించారు. రాగులు, సజ్జలు, అంటు కొర్రలు, జొన్నలు, మినుములు, అలసందలు, బొబ్బర్లు, పాలు, గుడ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కిషోర బాలికలు 11 నుండి 19 సంవత్సరములు లోపు బాలికలు పాటించవలసిన జాగ్రత్తలు ఆహార నియమాలను వివరించారు. అనంతరం శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓ మొహర్నిశ బేగం, సూపర్వైజర్ ముహర్నిసా బేగం, పంచాయతీ కార్యదర్శి నరసింహారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## లంచం అడిగితే ఫోన్ కొట్టండి



**సూర్య ప్రతినిధి ఖమ్మం:** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రభుత్వ అధికారులు ఎవరైనా ప్రజల పనులు చేయటానికి లంచాలు అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు తెలియపరచాలని ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అవినీతి నిరోధక శాఖ ఖమ్మం డిఎస్పి వై రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఫిర్యాదు చేయాల్సిన ఫోన్ నెంబర్లు డి.ఎస్.పి 9154388981 ఇన్స్పెక్టర్స్ వి 9154388984 9154388986 9154388987 టోల్ ఫ్రీ నెంబర్ 1064

## గిరిజన మత్స్య సహకార సంఘం ఎన్నిక



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** గిరిజన మృత్యుకారుల సహకార సంఘం గోవింద్ రాల పాలకవర్గం ఎన్నిక గోవింద్రాల గ్రామపంచాయతీలో కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలో 43 మంది సభ్యులు పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారి వరుణ్ కుమార్ ఎన్నికల ప్రక్రియను నిర్వహించి ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు. అధ్యక్షులుగా లాకావత్ రాందాస్, ఉపాధ్యక్షులుగా లకావత్ రామచందర్, సెక్రటరీగా మాలోత్ బావుసింగ్, డైరెక్టర్లుగా లాకావత్ లక్పతి, లాకావత్ సుఖ్యా నాయక్, లాకావత్ కిషన్, హట్కర్ కిషన్, ఆలోత్ ప్రేమ్ కుమార్, హట్కర్ రాములు లను ఏకగ్రీవంగా ఎన్ని కొట్టడం జరిగింది.

## 24 న కారేపల్లిలో శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం



**సింగరేణి(కారేపల్లి మార్చి 21)** గ్రామంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని కారేపల్లి సంత శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో మార్చి 24న వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహణాధికారులు తెలిపారు. 24వ తేదిన వేదపండితుల సమక్షంలో ఉదయం విష్వక్సేన పూజ,పుణ్యాహవాచనము, ఋత్విగ్వరణము,రక్షాబంధనపూజ, ద్వారతోరణపూజ,అరగింపు,తీర్థప్రసాద వినియోగము జరుగుతుందని తెలిపారు మధ్యాహ్నం స్వామివారి కళ్యాణ వేడుక నిర్వహిస్తామన్నారు.సాయంత్రం శ్రీలక్ష్మిపద్మావతి సహిత వేంకటేశ్వరస్వామివార్ల ఊరేగింపు కనులపండువగా జరగబోతుందని భక్తులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ముదిగొండ తుపాకుల యలగొండ స్వామి

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో సీఎం రేవంత్ రెడ్డి కలిసిన తుపాకుల**

**డీసీసీబీ ఛైర్మన్ పదవి బీసీ బిడ్డ తుపాకులకేనా**



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:** ముదిగొండ సహకార సొసైటీ చైర్మన్ గా కొనసాగుతున్న బిసి బిడ్డ తుపాకుల యలగొండ స్వామికే డీసీసీబీ చైర్మన్ పదవి ఇవ్వాలని బీసీ వర్గాలు, మండల ప్రజలు కోరుతున్నట్లు సమాచారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రధాన అనుచరుడుగా ఉన్న తుపాకుల యలగొండ స్వామి తుమ్మల చొరవతో హైదారాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డిని నివాసంలో కలిసి ఖమ్మం డిసిసిబి చైర్మన్ పదవికి అవకాశం కల్పించాలని కోరినట్లు తెలుస్తోంది.జనాభాలో 60శాతంగా ఉన్న బీసీలకు కాంగ్రెస్ పాలక వర్గంలో ప్రాధాన్యం ఇవ్వాలని, డీసీసీబీ చైర్మన్ పదవికి అన్ని అర్హతలు కలిగి ఉండడంతో ఆయనకే ఇవ్వాలని ఇప్పటికే జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే జిల్లాలో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికి ముఖ్యమైన పదవులు దక్కడంతో బీసీలకు అన్యాయం జరుగుతుందని వాపోతున్నారు. ముదిగొండ మండలంతో పాటు జిల్లాలో కూడా మంచి సంపాదించుకున్న యలగొండస్వామి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుతో పాటు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు కూడా ముఖ్య అనుచరుడిగా తుపాకుల సుపరిచితుడే దీంతో తుపాకులకే డీసీసీబీ చైర్మన్ పదవి దక్కాలని బీసీ వర్గాలు, మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా సామూహిక వేడుకలు



**కల్లూరు సూర్య న్యూస్ మార్చి (21) :** మండల పరిధి చంద్రుపట్ల శుక్రవారం చంద్రుపట్ల సెక్టారు నందు పోషణ పక్వాడ కార్యక్రమం లో భాగంగా, ఘనంగా సామూహిక వేడుకలు నిర్వహించడం జరిగినది. అనంతరం గర్భిణీ స్త్రీలు ,బాలింతలు , 0-5 సమత్సరల పిల్లలకు పోషకాహార విలువలు , సిరి ధాన్యాలు గురించి వారికి అవగాహన కల్పించడం జరిగింది . అందులో భాగంగా గిరిజన సంప్రదాయ వంటలు, గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదిదతర అంశాలపై వారు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత, ఏ యన్ యం చిట్టెమ్మ, సెక్రటరీ ప్రసాద్, ఏ ఈ ఓ పాటశాల ప్రధానోపాధ్యాయులు , అంగన్వాడీ టీచర్స్ తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## భయాందోళనలో రైతన్నలు

**రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తోగించండి సారూ**



**కూసుమంచి : సూర్య మేజర్ న్యూస్ :** దట్టమైన అడవినితలపించే రోడ్డు దానికి ఇరువైపులా పెరిగిన కంప పిచ్చి మొక్కలను తోగించండి సారూ అంటూ రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని జుజ్జుల్ రావు పేట గ్రామంలోని మల్లయ్య గూడెం రోడ్ కి పొలాలకు వెళ్లే దారి ఇరువైపులా దట్టమైన కంప ,చెట్లు , పిచ్చి మొక్కలు పెరిగి పొలాలకు వెళ్లేరైతన్నలకు ఎప్పటి కప్పుడు భయాందోళనకు గురవుతున్నారు . ఇట్టి విషయం పై స్థానికులు ఎన్ని సార్లు ఆర్ అండ్ బీ అధికారులు దృష్టికి తీసుకు వెళ్లినా కూడా వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం గమనార్హం.అంతే కాకుండా రాత్రి సమయంలో వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పట్టుకొని పోవాల్సిన పరిస్థితి ఉందని పాదచారులు ,రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఏదో ఒక పని రైతన్నలు, వాహనదారులు వెళ్లాలంటే అడవిలా తలపించే రోడ్డుకు ఇరవైపులా పెరిగిన కంప చెట్లు భయం కరంగా ఉన్నాయని , అను నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి గుండా రైతన్నలు, వాహదారులు అధిక సంఖ్యలో వెళుతూ ఉంటారు.రాత్రి సమయాల్లో రైతన్నలు పొలం పనుల కోసం ఈ దారి గుండానే వెళ్ళాలి. ఆ సమయం లో ఒక విష పురుగు లాంటివి కరచి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు . ఇట్టి విషయం పై అధికారులు స్పందించి వేణు వెంటనే ఈ రోడ్డుకు ఇరువైపులా పరిశుభ్రం చేస్తారని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

## పోషణ పక్వాడా కార్యక్రమాలు పోషక విలువలున్న ఆహారాన్ని తయారు చేసుకోండి : కమల ప్రియ



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** రెండు వారాలపాటు పోషణ పక్వాడా కార్యక్రమాలు నిర్వహించాలని సీడీపీఓ కమలప్రియ అన్నారు.ఖమ్మం రూరల్ ప్రాజెక్ట్ లెవల్ పరిధిలో పోషణ పక్వాడా కార్యక్రమ%శీ%లో భాగంగ మండలంలోని తనికెళ్ల గ్రామంలో గల రైతు వేదిక భవనం వద్ద పోషణ విలువలు ఉన్న ఆహార%శీ%పై గర్భిణీ స్త్రీలు,కిషోర్ బాలికలు,చిన్నపిల్లలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమలో సీడీపీఓ హాజరై మాట్లాడుతూ...ప్రతి సమత్సరం మార్చి నెలలో పోషణ పక్వాడా కార్యక్రమాలు నిర్వహిస్తామని అందులోని భాగంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలపై అంగన్వాడీ కార్యకర్తలకు,గర్భిణీ స్త్రీలు,బాలింతలకు ప్రదర్శన ద్వారా వివరించారు.పోషక ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని,గర్భిణీ స్త్రీలు రక్త హీనత సమస్యలు రావని,ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పోషకాహారం తీసుకోవడం వల్ల పుట్టే పిల్లలు ఆరోగ్యంగా,దృఢంగా ఉంటారని తెలిపారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు పసుపు కుంకుమలు అందించి శ్రీమంతాలు, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉషారాణి ఎంపీడీఓ రోజారాని,శివమ్మా,గీత,జాన్సన్ పాల్గొన్నారు.

# పాత రోడ్డుకు మహర్దశ

## తుమ్మల కృషితో బీటీ రోడ్డు నిర్మాణం





**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ :** మార్చి 21 రఘునాథపాలెం మండలం రఘునాథపాలెం స్టేజి నుండి 30సంవత్సరల నుండి కంకర మిల్లుకు వెళ్లేరోడ్డు నుండి తిరిగే వాహనాలు వలన దుబ్బ దూళితో ఇబ్బంది పడుతున్న ఇంత వరకు గతంలో ఏఒక్క నాయకుడు పట్టించుకోలేదు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మందా బుచ్చిబాబు సొరవతో పట్టుదలతో ఒక్కడితోనే ఈ బిటీ రోడ్డుతో మోక్షం కలిగిందని ప్రజలందరూ చెబుతున్నారు గత నియంత పాలనలో భయపడే రోజుల్లో కాంగ్రెస్ జెండా పట్టాలి అంటే భయపడే రోజులో ఎవరు కుడా ముందుకు రాని సాహసం చేయని రోజులో 10సంవత్సరాలుగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక వ్యక్తి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీ లేదన్న సమయంలో వైఎస్ఆర్ విగ్రహం పెట్టి ఫ్లెక్సీలు పెట్టి రచ్చబండ కార్యక్రమాలు పార్టీ కార్యక్రమాలను దిగ్విజయంగా ఘనంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కోసం ప్రాణాలు తెగించి పార్టీ ఉనికిని కాపాడిన వ్యక్తిగా గత ప్రభుత్వాలు చేసిన అవినీతి అక్రమాలను తప్పులను ఎత్తి చూపినందుకు లాఠీల చేత దెబ్బలు తిన్న అవమానాలు పడ్డ ఆర్థికంగా నష్టపోయినా ఇబ్బందులు వచ్చిన ఎప్పటికప్పుడు బయట పెడుతూ ప్రజల దృష్టికి తీసుకు వెళ్లిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీని దినదిన అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం చేసి నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా పోరాడుతున్న వ్యక్తి శక్తి రఘునాధపాలెం గ్రామంలో ఎవరిని అడిగినా చెప్పే పేరు ఒకటే మందా బుచ్చిబాబు అని చెబుతారు ఎందుకంటే ఆ ఒక్కడే పార్టీని నిలబెట్టాడు గతంలో స్మశాన వాటిక మట్టిరోడ్డు కోసం డ్రైనేజీల సమస్యల కోసం రోడ్ల కోసం 5కోట్ల రూపాయల గుడి భూమిని కబ్జా కాకుండా కాపాడిన పంచాయతీ లెక్కలను గ్రామంలో కరపత్రాలు వేసి ఇంటింటికి పంచిన బడిలొ సమస్య వచ్చిన అక్రమ మైనింగ్ పై 16 కోట్లు జరిమానా ఏపించిన ఏ విషయంలోనైన ఏ సమస్య చెప్పిన పట్టు విడవని విక్రమార్కుడు లెక్క ఎక్కడ రాజీ పడకుండా పని చేశాడు ఎన్నో సంవత్సరల సమస్య ఈ రోడ్డు బిటీ రోడ్డు పోపిస్తూ ప్రజల మన్నాళ్లు పొందుతున్నాడు మాఊరి కోసం మా గ్రామ అభివృద్ధి కోసం మాకోసం పనిచేసే ఇలాంటి వ్యక్తికి రేపు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందని అంటున్నారు వయస్సు అనుభవం కాదు మంచి చెయ్యాలి అనే తపన ఉండాలి ప్రజల కోసం ఊరి కోసం సమస్యల కోసం అభివృద్ధి కోసం పనిచేసేవాడే నాయకుడిగా ప్రజల్లో ఉంటాడని ప్రజా అభిప్రాయం తెలియజేస్తున్నారు

# బోన్ క్యాన్సర్‌కు చికిత్స ఉంది

### ఏ క్యాన్సర్ అయినా ఉపశమనం పొందవచ్చు

### క్యాన్సర్ స్పెషలిస్ట్, బ్లడ్ డిజార్డర్స్ స్పెషలిస్టు డాక్టర్ హరిష్ కంచర్ల

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** బోన్ క్యాన్సర్ కు చికిత్స ఉందని, తొలిదశలో నిర్ధారణ చేస్తే క్యాన్సర్లు, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ సక్సెస్ రేట్లు 90శాతం మించి ఉంటాయని క్యాన్సర్ స్పెషలిస్ట్ యశోద హాస్పిటల్ సోమాజిగూడ వైద్యులు డాక్టర్ హరిష్ కంచర్ల అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో.. బోన్ క్యాన్సర్‌పై విజయం సాధించిన విజేతలతో క్యాన్సర్ సర్వైవర్స్ సమ్మిట్ నిర్వహించారు. "క్యాన్సర్‌ల గురించి అవగాహన కల్పించడానికి, 'క్యాన్సర్‌లు పూర్తిగా నయం కావడమే కాకుండా, విజయవంతం అయిన తర్వాత రోగులు సాధారణ జీవితం కొనసాగించవచ్చు అనే వాస్తవాన్ని నొక్కిచెప్పడానికి క్యాన్సర్ సర్వైవర్స్ మీట్‌ను ఖమ్మంలో నిర్వహించడం జరిగిందన్నారు. చికిత్స తర్వాత మనలాగే పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చు అన్నారు. పేషెంట్ సర్వైవర్స్ మీట్ క్యాన్సర్ బారిన పడినవారు ముందుకు రావడానికి, వారిని ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సీనియర్ క్యాన్సర్ స్పెషలిస్ట్, హెమటాలజిస్ట్ డాక్టర్ హరీష్ అన్నారు. బోన్ క్యాన్సర్ అనేది టీనేజ్ పిల్లలో ఎక్కువగా వస్తుందని, ఎముక మజ్జ, కార్టెక్స్ భాగాన్ని ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్ అని, ఇందులో ఆస్టియోసర్కోమా, ఎవింగ్స్ సర్కోమా, ఖాండ్రో సర్కోమా అనే రకాలు ఉంటాయన్నారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం వల్ల పూర్తిగా నయం అయ్యే అవకాశాలు గణనీయంగా ఉన్నాయన్నారు. క్యాన్సర్ పరిశోధన చికిత్సలో తాజా పురోగతిని డాక్టర్ హరీష్ వివరించారు. ప్రస్తుత తరుణంలో 2024లో వచ్చే క్యాన్సర్‌లు ఆధునిక కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, బోన్ మ్యారో, ట్రాన్స్‌ప్లాంట్




వంటి అత్యంత అధునాతన చికిత్సలతో నయం చేయవచ్చన్నారు. వాస్తవానికి టార్గెటెడ్ థెరపీలు, ఇమ్యునోథెరపీల ద్వారా ఆరోగ్యకరమైన కణాలను ప్రభావితం చేయకుండా క్యాన్సర్ కణాలను ఎంపికచేసి చంపుతాయని, తద్వారా కొన్ని రకాల క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా మరింత విజయం సాధించడంతో పాటు సైడ్ ఎఫెక్ట్స్ తగ్గుతాయన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఎవింగ్స సర్కోమాకి ట్రీట్మెంట్ చేయించుకున్న ఖమ్మం నగరానికి చెందిన 8 ఏళ్ల చిన్నారి ఆరోగ్యంగా ఉందన్నారు. పాప విషయంలో ముందుగా చెమొథెరపీ ఇచ్చి సైజ్ తగ్గిన తర్వాత క్యాన్సర్ స్టార్ట్ అయినా బోన్ పార్ట్ కి రేడియేషన్ ట్రీట్మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. గత 2 సంవత్సరాలుగా రెగ్యులర్ చెక్ అప్ చేసుకుంటూ ఆరోగ్యంగా వుందని పాప తండ్రి నరసింహరావు పేర్కొన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ఏ క్యాన్సర్ నుండి అయినా ఉపశమనం పొందవచ్చని డాక్టర్ హరీష్ స్పష్టం చేశారు. క్యాన్సర్ స్క్రీనింగ్, క్యాన్సర్ వ్యాక్సినేషన్ గురించి ప్రజలలో అవగాహన తెప్పించడానికి మీడియా ద్వారానే సాధ్యం అవుతుందని తమవంతు కృషి చేస్తున్నామని, క్యాన్సర్ బారిన పడకుండా ప్రజలని అప్రమత్తం చేయాలని కోరుకుంటు న్నామన్నారు. విలేకరుల సమావేశంలో ఖమ్మం యశోద ఆసుపత్రి మేనేజర్ శ్రీనాథ్ పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ అవినీతిపై సమగ్ర దర్యాప్తు జరపాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు

**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మున్సిపాలిటీ అవినీతి పై సమగ్ర దర్యాప్తు జరపాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.వైరా మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం కలిసి వైరా లో వేలాది ఇంటి స్థలాలు తప్పుడు ధృవీకరణ పత్రాలను సృష్టి వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయుటకు అవకాశం ఇచ్చారు అని అదేవిధంగా ఇంటి పన్నులు రివైజ్ చేయాలని ప్రజలు ఉద్యమం చేస్తే పేద మధ్యతరగతి ప్రజలకు ఇంటి పన్నులు భారం తక్కువ చేయకుండా ముడుపులు చెల్లించిన వారికి మాత్రమే తక్కువ చేశారు అని అన్నారు ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరపాలి అని డిమాండ్ చేశారు.

# ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ కలిసిన చెన్నారావు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నాగర ప్రీతమ్ ను టిపిసిసి రాష్ట్ర కన్వీనర్ దర్జీ. చెన్నారావు గురువారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలోని గోపవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కన్వీనర్ చెన్నారావు హైదరాబాద్ లోని గాంధీభవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ కు పూలబొకే ఇచ్చిశు భాకాంక్షలుతెలిపారు.వెనుకబడిన ఎస్సి సామాజికవర్గా ప్రజల అభివృద్ధి కోసం కృషిచేయాలని కోరారు.కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కరుణాకర్ ఆయనకు శాలువలతో సన్మానించి అభినందించారు.

# లోక్ సభ ఎన్నికల నేపద్యం లో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** లోక్‌సభ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్‌బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ సాధారణ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి రాజకీయ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణ పనులు చేయాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ తేది సమీపిస్తున్నందున వివిధ రాజకీయ పార్టీలు తమ పార్టీల ప్రచార సామాగ్రి ముద్రణకు ప్రింటింగ్ ప్రెస్ లకు వస్తారని, అయితే అనుమతి పొందిన వాటిని మాత్రమే ముద్రించాలని ఆయన అన్నారు. పార్టీలు తాము ప్రచురించవలసిన వివరాలకు సంబంధించిన అంశాలను నిర్ణీత ప్రొఫార్మాలలో సమర్పించాలని, అట్టి వాటిని పరిశీలించి అనుమతించడం గాని, తిరస్కరించడం గాని జరుగుతుందని తెలిపారు. పోస్టర్లు గాని, కరపత్రాలు గాని, ఇతర ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రించుటకు ముందుగా ఇద్దరు వ్యక్తులు తనకు పబ్లిషర్ తెలిసినట్లుగా ధృవీకరిస్తూ ఇచ్చిన డిక్లరేషన్ కాపి రెండు పత్రాలను పబ్లిషర్ నుండి పొందిన తరువాతనే సదరు ప్రింటరు ముద్రణకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు ప్రచురించే ప్రచార సామాగ్రిపై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా, సెల్ నెంబర్, ప్రచురణ ప్రతుల సంఖ్య, ప్రచురించే అభ్యర్థి పేరు, చిరునామా వివరాలు తప్పని సరిగా ముద్రించాలని తెలిపారు. ముద్రితమైన ప్రచార సామాగ్రి ప్రతి పై ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్ తో పాటు సూచించిన ప్రొఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య, ప్రింటింగ్ చేయడానికి వసూలు చేసిన మొత్తం (ధర)కు సంబంధించిన వివరాలను సమర్పించాలని ఆయన తెలిపారు. ప్రింటింగ్, పబ్లిషర్ పేరు లేకుండా ఎన్నికల అంశాలతో ముడిపడిన పోస్టర్లు, కరపత్రాలు,ఇతర ప్రచార సామాగ్రిని ముద్రించినా, నిర్దేశించిన సంఖ్యకు మించి ముద్రించినా ఎన్నికల ప్రవర్తనా నియమావళిలోని ప్రజాప్రాతినిధ్య చట్ట ప్రకారం చర్యలకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. పెట్రోల్ బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులు రోజువారి లావాదేవీల వివరాలు, డబ్బు లావాదేవీలు జరిపే వారి వివరాలు తెలియజేసి వాటికి సంబంధించిన విక్రయాలు నగదుకు సంబంధించి వివరాలు తెలియాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ అధికారి మురళీధర్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్ ప్రింటింగ్ ప్రెస్, పెట్రోల్ల్ బంక్, గోల్డ్ షాపుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాల్లో అన్నీ మౌలిక సదుపాయాల కల్పన చేయాలి








జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, సూర్య బ్యూరో మార్చి 21:** ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్ ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని కస్బా బజార్, సుందరయ్య నగర్, ఖాజీపుర, శాంతినగర్ ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలు సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ, రద్దీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

## మండల ప్రాథమిక కేంద్రము ఆకస్మిక తనిఖీ



**సూర్య బ్యూరో/ కూసుమంచి మేజర్ న్యూస్ :** మండల కేంద్రము లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ వైద్యులు రవీంద్రనాయక్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మాలతి వారు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. కూసుమంచి ఎం సి హెచ్ ఇండికేటర్స్ , ఇంకా అన్ని నేషనల్ ప్రోగ్రామ్స్ ఇంప్రూవ్ చేయడానికి వారు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా వారు అన్ని రికార్డులు, గదులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు కిషోర్ , సి హెచ్ ఓ ఎండి వలుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది నెలల శిక్షణ అత్యంత కీలకమైనది : సీ పి సునీల్ దత్





**ఖమ్మం సూర్య బ్యూరో :** ట్రైనీ కానిస్టేబుళ్ల వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకు తొమ్మిది నెలల శిక్షణ చాల కీలకమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం పోలీస్ శిక్షణ కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. శిక్షణలో భాగంగా ఫైరింగ్ రేంజ్ నందు సిబ్బందికి ఇస్తున్న ఫైరింగ్ ప్రాక్టీస్ శిక్షణను పోలీస్ కమిషనర్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు మీరంతా సుదీర్ఘ కాలంపాటు సగర్వంగా అందించబోయే సేవలకు శిక్షణ చాల కీలకమైనదని అన్నారు. ఇందుకోసం కావల్సిన శక్తి సామర్థ్యాలను, నిబద్ధతను శిక్షణలో మేము మీకు నేర్పిస్తామని, మీ లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి అంకితభావంతో ముందుకు వెళ్తూ..పోలీసు శాఖకు పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తారని విశ్వసిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపి గణేష్, ఏసీపీ రవి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ లు తిరుపతి, అప్పలనాయుడు, నాగులమీరా పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాల లో బ్లాక్ అండ్ వైట్ 'డే'




**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్ :** శ్రీ చైతన్య పాఠశాల యందు బ్లాక్ అండ్ వైట్ డే సెలబ్రేషన్స్ ఎంతో ఘనంగా నిర్వహించారు .ఈ సెలబ్రేషన్లో ప్రీ ప్రైమరీ పిల్లలకు బ్లాక్ అండ్ వైట్ కలర్ పై అవగాహన వచ్చే విధంగా వారికి వివిధ రకాల వస్తువులను పిల్లలకి చూపించారు. ఉపాధ్యాయులందరూ చక్కగా నలుపు తెలుపుల గురించి వివరించారు. ప్రీ ప్రైమరీ పిల్లలు చక్కగా నలుపు తెలుపు డ్రెస్సులతో అలంకరించుకొని వచ్చారు. పండ్ల లోను ధాన్యం గింజలలో వివిధ రకాల థింగ్స్ ని తీసుకొచ్చి చూపించారు .ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య ,ఏజీఎం చేతన్ ,ప్రిన్సిపల్ నీరజ ,ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రైమరీ ఇంచార్జెస్ సుకన్య, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత, హై స్కూల్ డీన్ రామ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారుశ్రీ చైతన్య పాఠశాల యందు బ్లాక్ అండ్ వైట్ డే సెలబ్రేషన్స్ ఎంతో ఘనంగా నిర్వహించారు .ఈ సెలబ్రేషన్లో ప్రీ ప్రైమరీ పిల్లలకు బ్లాక్ అండ్ వైట్ కలర్ పై అవగాహన వచ్చే విధంగా వారికి వివిధ రకాల వస్తువులను పిల్లలకి చూపించారు. ఉపాధ్యాయులందరూ చక్కగా నలుపు తెలుపుల గురించి వివరించారు. ప్రీ ప్రైమరీ పిల్లలు చక్కగా నలుపు తెలుపు డ్రెస్సులతో అలంకరించుకొని వచ్చారు. పండ్ల లోను ధాన్యం గింజలలో వివిధ రకాల థింగ్స్ ని తీసుకొచ్చి చూపించారు .ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య ,ఏజీఎం చేతన్ ,ప్రిన్సిపల్ నీరజ ,ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రైమరీ ఇంచార్జెస్ సుకన్య, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత, హై స్కూల్ డీన్ రామ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## హెల్మెట్ వాడకంపై ట్రాఫిక్ పోలీసుల అవగాహన

### నెంబర్ ప్లేట్ లేని ఆరు వాహనాలపై కేసులు నమోదు



**ఖమ్మం సూర్య బ్యూరో :** వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో గురువారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో జెడ్ పి సెంటర్ వద్ద శుక్రవారం ఆయన వాహనదారులకు హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని అన్నారు. అదేవిధంగా నగరంలో నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న ఆరు ద్విచక్ర వాహనాలపై ఖమ్మం వన్ టౌన్, టూ టౌన్ , త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో 420/511 మరియు మోటార్ వెహికిల్ చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నెంబరు ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలు, ర్యాష్ డైవింగ్, హెల్మెట్ ధరించని వాహనాలపై దృష్టి సారించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్ల తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రవి, వెంకన్న, సాగర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ గా జనక్ ప్రసాద్



**-శుభాకాంక్షలు తెలిపిన రజాక్ ,కృష్ణంరాజు , వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ఐ న్ టి యూ సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ని కొత్తగూడెం రీజియన్ వైస్ ప్రెసిడెంట్లు,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం డి రజాక్ , మణుగూరు వైస్ ప్రెసిడెంట్ కృష్ణం రాజు , ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు.కలిసి శుభాకాంక్షలు తెలిపి,అనంతరం సన్మానించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక లోకానికి ఎనలేని సేవ చేసిందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి వారికి ఈ పదవి ఇచ్చిందని దీని ద్వారా రాష్ట్రంలో ఉన్న అన్ని పరిశ్రమల సంగతిత ఆంగటిత కార్మిక లోకానికి మేలు జరిగేలా జనక్ ప్రసాద్ కృషి చేస్తారని అన్నారు . ఈ నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వారితో పాటు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి , సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , సెంట్రల్ జనరల్ సెక్రెటరీ వంగ లక్ష్మీపతి గౌడ్ , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ , ఆర్ జి -త్రీ నాయకులు ఉయ్యాల కుమార స్వామి , సురేష్ , రామారావు, అరుణ్ ,తదితరులు పాల్గొన్నారు .

## అటవీ సంరక్షణ కొరకు ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించిన సతీష్ ఖండేల్వాల్.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ప్రపంచ అటవీ దినోత్సవం పురస్కరించుకొని ఇల్లందు మండల కార్యాలయం ప్రాంగణంలో అటవీ సంరక్షణ కొరకు ప్రాణాలు కోల్పోయిన అటవీశాఖ అమరవీరుల స్థూపానికి సంఘసంస్కర్త గాయత్రి పరివార్ యుగ్ నిర్మాన్ మిషన్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ అటవీ సిబ్బంది,శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. అడవులను జంతువులను రక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని ఖండేల్వాల్ కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు ఒక్క చెట్టునైనా సరే నాటాలని తద్వారా మంచి వాతావరణంతో ఆరోగ్య జీవితం గడపాలని ఆయన తెలిపారు. ఏకల్ అభియాన్ జిల్లా ఉపాధ్యక్షులు అప్పలరాజు, అటవి శాఖ డిఆర్ఓ సాల్మన్ రాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు బేబీ, ఎం ఝాన్సీ, శాంతి ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి.



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల లో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని గుండాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్యారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలకు 30 సీట్లు, బాలురకు 30 సీట్లు మొత్తం 60 సీట్లకు గాను ఈనెల 22వ తారీకు వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలని కోరారు.

## క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్):- కొత్తగూడెం జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ మీటింగ్ హాల్ నందు గురువారం సూపరింటెండెంట్ అధ్యక్షతన క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ డిటీసీఓ క్షయ వ్యాధి లక్షణాలు, రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గటం, దగ్గినప్పుడు తెమడ లో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షా కేంద్రానికి వెళ్లి తేమాడ పరీక్ష, ఎక్స్రే పరీక్ష చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు మింగితే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చునని తెలియజేశారు. సాతి ఎన్జీవో కోఆర్డినేటర్ మనోహర్ రెడ్డి పీడియాట్రిక్ టిబి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్స్, నర్సింగ్ ఆఫీసర్లు, ఎన్ టీఈపిసి కీ స్టాఫ్ పాల్గొన్నారు.



## పాల్వంచ స్వర్గధామం ను అభివృద్ధి చేసేలా కృషి చేయాలి

**- డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ సూర్య (మేజర్ న్యూస్)=ల్వంచ పట్టణంలో కె టి పి ఎస్ కర్మాగారం ప్రక్కన వున్న స్వర్గధామం (వైకుంఠధామం) ను అభివృద్ధి చేసేలా మున్సిపల్ అధికారులు కృషి చేయాలని లిఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావులి అన్నారు.స్వర్గధామంను అభివృద్ధిలి చేసేందుకు లినూతన కమిటీలి ని ఎన్నుకున్నారు. గురువారం నూతన కమిటీ లిమున్సిపల్ కమీషనర్ స్వామిలి ని కలిసి పరిచయ కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా లికొత్వాలలి మాట్లాడుతూ స్మశాన వాటికలో మౌలిక సదుపాలయాలు కల్పించాలి అన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి 400 గజాల స్థలాన్ని ఉచితంగా దానం చేసిన లికాపర్తి వెంకటాచారిని కొత్వాల అభినందించారు.

### -స్వర్గధామం నూతన కార్యవర్గం

లిగౌరవాధ్యక్షులుగా కొత్వాల శ్రీనివాసరావు, గౌరవ సలహాదారులుగా రావూరి నాగేశ్వరరావు, అడుసుమిల్లి సాయిబాబు, కాపర్తి వెంకటాచారి, జాలే జానకిరెడ్డి, దొడ్డా రవికుమార్, సాదం రామకృష్ణ, ఎర్రంశెట్టి ముత్తయ్య, అధ్యక్షులుగా సాయిని కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కోండం వెంకన్న, ఇంటూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులుగా బత్తుల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా పొందూరి నర్సింహారావు, శనగా రామచందరరావు, ఆఫీస్ సెక్రెటరీగా సూర్యదేవర శివప్రసాద్, ఆర్గనైసింగ్ కార్యదర్శులుగా సమ్మిడి జనార్ధనరెడ్డి, ఆడెపు రమాకాంత్, కాల్వ ప్రకాశరావు, కోశాధికారిగా ఆరె శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా కొమరవల్లి రవీందర్, చావా జగన్మోహనరావు, మస్నా శ్రీనివాసరావు, కట్ల శ్రీనివాలు, దిగుట్ల వెంకటాచారిలి లను ఎన్నుకున్నారు.

## దుప్పటి భద్రమ్మ కుటుంబానికి రేగా పరామర్శ



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దుప్పటి రమణ మాతృమూర్తి దుప్పటి భద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం ఆమె సంస్మరణ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రమణ, కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, బాలి శ్రీహరి, బానోతు శ్రీను, వసంత, యారం వెంకటరెడ్డి, యక్కంటి నరేష్రెడ్డి, సానికొమ్ము రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణ మన బాధ్యత

**-గురుకుల డిగ్రీ కళాశాల(బాలురు) మణుగూరు లో అటవీ దినోత్సవం**

మణుగూరు ,సూర్య (మేజర్ న్యూస్ )-తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల (బాలురు) మణుగూరు లో గురువారం ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా కళాశాల విద్యార్థులు మిట్టగూడెం నుంచి కళ్యాణపురం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రస్తుతం అడవుల స్థితిని తెలుపుతూ అడవుల ప్రాముఖ్యతను, ప్రయోజనాలను "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" "పర్యావరణ రక్షణ మన బాధ్యత" అని విద్యార్థులు వివిధ నినాదాలతో అడవుల విశిష్టతను గ్రామ ప్రజలకు తెలియచేశారు. ర్యాలీ అనంతరం కళాశాల ప్రాంగణంలో చెట్లు నాటడం, చెట్లు పెంపకం పై అవగాహన కల్పిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ జి. స్వప్న కుమారి , బోటనీ విభాగం, కళాశాల అధ్యాపక, అధ్యపకేతర బృందం , ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.



## ఎంపీ నామ చొరవతో క్యాన్సర్ బాధితునికి రూ.3 లక్షల ఆర్థిక సాయం మంజూరు

### నామకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు

ఖమ్మం, మార్చి 21 : బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో క్యాన్సర్ బాధితునికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.3లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు పీఎంవో నుంచి ఎంపీ నామకు లేఖ అందింది. వివరాల్లోకి వెళితే.. వైరా మండలం సోమవారం సుందరయ్య నగర్ కు చెందిన కట్ల శ్రీకాంత్ కుమారుడు కట్ల ధృవంశ్ క్యాన్సర్ తో బాధ పడుతూ , సికింద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం పెద్ద మొత్తం లో డబ్బు అవసరం కావడంతో బాధితుడు ఎంపీ నామ నాగేశ్వరరావు ను కలిసి, తన ఆర్థిక పరిస్థితి వివరించి, ఆర్థిక సాయం కావాలని కోరగా నామ వెంటనే స్పందించి ప్రధానమంత్రి కార్యాలయంతో మాట్లాడి, మెరుగైన చికిత్స కోసం బాధితునికి రూ.3 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత అమౌంట్ ను పీఎంవో నుంచి నేరుగా ఆస్పత్రికి బదిలీ చేశారు. ఈ డబ్బుతో మెరుగైన చికిత్స చేయించుకుని, త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం నామ నాగేశ్వరరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## మోడీకి అందిన ఎంపీ నామ లేఖ

### యన్ టీ ఆర్ కు భారత రత్న ఇవ్వాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఎంపీ నామ నాగేశ్వరరావు లేఖ



ఖమ్మం, మార్చి 21 : భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డును దివంగత ప్రముఖ సినీ నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు ప్రకటించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరుతూ ఇటీవల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రాసి లేఖను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్వీకరించినట్లు ఎంపీ నామకు తిరుగు సమాధానం అందింది. ఈ మేరకు ఎంపీ నామకు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేకించి లేఖ అందింది. ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డ్ రావాలన్నది దేశ ప్రజల కోరిక అని, హృదయ పూర్వక భావన అని ఇటీవల మోడీకి రాసిన లేఖలో నామ కోరిన సంగతి తెలిసిందే. భారతీయ సినిమా రంగం తో పాటు మన దేశంలోని సామాజిక-రాజకీయ రంగాలలో విశిష్ట సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి అయిన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్ ) పేరును భారతరత్న అవార్డుకు సిఫార్సు చేయాలని లేఖ లో నామ పేర్కొన్నారు.

## ఆఫీస్‌కు వెళ్లకుండానే అన్‌లైన్‌లో ఓటు నమోదు విద్యార్థులకు ఆటల పోటీలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి 21) 18 ఎండ్లు నిండిన యువకులు ఓటు హక్కు నమోదుకు ఆఫీస్‌లకు వెళ్ల కుండానే అన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకోవచ్చని తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎన్.రాజారామ్ లు అన్నారు. గురువారం కారేపల్లి కస్తూర్బాగాంధీ బాలికాగురుకుల విద్యాలయంలో ఓటర్ల చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటు ప్రతి పౌరుడి హక్కు అని దాని నమోదు అన్‌లైన్‌లో క్షణాలలో చేసుకోవచ్చున్నారు. ఓటు హక్కు నమోదు చేసుకున్న యువఓటర్లు తప్పని సరిగా తమ హక్కును వినియోగించుకోని ప్రజాస్వామ్య విలువను పెంచాలన్నారు. కేజీబీవీలో స్పోర్ట్‌మీట్ ఖమ్మం నెహ్రు యువకేంద్రం ఆధ్వర్యంలో జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల,ప్రోగ్రాం అధికారి కమర్తపు భానుచందర్ ఆదేశాలతో కారేపల్లి కస్తూర్భా విద్యాలయంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్ మీట్‌ను నిర్వహించారు. ఈ స్పోర్ట్ మీట్‌ను తహసీల్దార్ సంపత్, ఎస్సై ఎన్. రాజారామ్‌లు లు ప్రారంభించారు. ఈసందర్బంగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ జీ.రన్సీసౌజన్య, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య పీడీ సీతా కళ్యాణి,ఎస్‌కె.సుల్తాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యటించిన ప్రజారోగ్యకుటుంబ సంక్షేమశాఖ సంచాలకులు రవీందర్ నాయక్





**ఖమ్మం (సూర్య బ్యూరో):** రాష్ట్ర ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ ఖమ్మం జిల్లాను సందర్శించారు. మొదట కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా వైద్య ఆరోగ్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం సందర్శించి జిల్లా వైద్య శాఖ ప్రోగ్రాం అధికారుల సమావేశంలో పాల్గొని జిల్లాలో అమలు అవుతున్న ఆరోగ్య కార్యక్రమాలైన, మాతా శిశు సంక్షేమ కార్యక్రమం, ఇమ్యూనైజేషన్ కార్యక్రమం, జాతీయ ఆరోగ్య మిషన్, జాతీయ కీటక జనిత రోగ నివారణ కార్యక్రమం, జాతీయ కుష్ఠ నివారణ కార్యక్రమం, అసంక్రమణ వ్యాదుల నివారణ కార్యక్రమం మొదలైన కార్యక్రమాల పై రివ్యూ చేశారు. ప్రోగ్రాం అధికారులు కార్యక్రమ అమలులో నిబద్ధత పాటించి అమలు పరచాలని అప్పుడే ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందుతాయని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలులో అధికారులు చొరవ చూపి అమలైన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి జిల్లాను రాష్ట్రంలో నెంబర్ వన్ గా ఉంచాలని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రి లలో సీ సెక్షన్ ఆపరేషన్లు తగ్గించి సాధారణ ప్రసవాలను పెంచే విదంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.ఎచ్.ఓ లు డాక్టర్ సైదులు, డాక్టర్ సీతారం, డి.ఐ.ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ చందు నాయక్, డి.ఎల్.ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ భాస్కర్ నాయక్, డెమో కాశీనాథ్, ఎన్ హెచ్ ఎం డి పి ఓ నీలోహన , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ సోసైటీ డైరెక్టర్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి 21)సోసైటీ డైరెక్టర్ పోతురాజు రమేష్ గురువారం కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ సమక్ష్యంలో కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. బాజుమల్లాయిగూడెంకు చెందిన పోతురాజు రమేష్ బీఆర్ఎస్ నుండి సోసైటీ డైరెక్టర్‌గా గెలిచారు. మారిన రాజకీయ పరిస్థితులలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్త శ్రమకు గుర్తింపు ఇస్తుందన్నారు. కలిసి కట్టుగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు డైరెక్టర్ కోలేటి రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమ్మూర్తి తదితరులు పాల్గన్నారు.

## సూర్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం (సూర్య బ్యూరో)** పొన్నగంటి సూర్యనారాయణ మరణించిన విషయం తెలుసుకొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగృహానికి చేరుకొని సూర్యనారాయణ పార్టీవ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగావారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతల్లో నియమితులైన సీపీ రాధాకృష్ణన్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

